www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 127 | బుధవారం | 05, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## సమ్మక్క-సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు

# ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
- ఎకో టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలి
- టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
- పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
- గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం
- CAMPA పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,మార్చి 04(వార్త వేదిక సూర్య):** సమ్మక్క, సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మ కంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవా దాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయల తో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు.

రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే

మిగతా 2లో..

# రూ.1,891 కోట్ల బకాయిలు చెల్లించండి

- సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి



**ఢిల్లీ,మార్చి 04(వార్త వేదిక సూర్య):** భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిశారు.

నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేళ్లయినందున వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.

2021, జూన్ నుంచి 2022, ఏప్రిల్ వరకు నాన్ ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని వారు కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెల నెల రోజులు కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రి జోషికి తెలియజేశారు.

మిగతా 2లో..

# పర్యాటక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- సమృద్ధిగా ఉన్న టూరిజం వనరులను వినియోగంలోకి తీసుకురావాలి
- ప్రభుత్వానికి ఆదాయం రాని పిపిపి ప్రాజెక్టులపై సమీక్షించండి
- సాఫ్ట్వేర్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ పరిసర ప్రాంతాల చుట్టు కొత్త ప్రాజెక్టులు తీసుకురండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్,మార్చి 04(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో 2025- 26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, కల్చర్, ఆర్కియాలజీ శాఖలకు సంబంధించి ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన టూరిజం పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఆలోచనకు అనుగుణంగానే బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రానికి టూరిజం ద్వారా ఆదాయ వనరులు పెంచుకోవడానికి కావలసిన వనరులు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకురావడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎకో టూరిజం, మెడికల్- వెల్నెస్ టూరిజం,

మిగతా 2లో..

# బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం


- సీసీఐని పునః ప్రారంభిస్తామని ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా ?
- ఎక్స్ వేదికగా బీజేపీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్




**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గం. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా ?

సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్ధనాదాలు వినిపించడం లేదా ? ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద

మిగతా 2లో..



## ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద

# 144 సెక్షన్ అమలు

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** ఈ నెల 5 నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ వెల్లడించారు. మంగళవారం ఆయన .ఒక ప్రకటన విడుదల చేశారు.

మిగతా 2లో..



# సామాజిక సేవలో యువత పాలుపంచుకోవాలి

## నాంపల్లిలో నిర్వహించే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి,ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** యువత సామాజిక సేవలో పాల్పంచుకొని రానున్న ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు .ఈనెల తొమ్మిదో తారీఖున నాంపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నాంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మునుగోడు నియోజకవర్గం లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఇప్పటివరకు 453 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించినట్లు ఆయన తెలిపాడు. ఈ సామాజిక సేవలో యువకులు, పలు పార్టీల చెందిన నాయకులు పాల్గొని భాగస్వాములు కావాలని అన్నాడు సామాజిక

మిగతా 2లో..



# రూ. 30వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం

- నాడు భూములు అమ్మొద్దంటూ రేవంత్ రెడ్డి సుద్దులు, నేడు భూముల అమ్మకానికి టెండర్లు
- పీసీసీ చీఫ్ హెూదాలో ఒక మాట, ముఖ్యమంత్రి కాగానే మరో మాట
- భూముల అమ్మకంలో అసెంబ్లీని సైతం తప్పుదోవ పట్టించిన రేవంత్, పొంగులేటి
- కేసీఆర్ సాధించిన ప్రగతిని మార్కెటింగ్ కోసం వినియోగించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పదేళ్లలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయ్యిందంటూ టెండర్ నోట్ లో ప్రస్తావన
- కాంగ్రెస్ ద్వంద్వ నీతికి, రెండు నాల్కల ధోరణికి మరో ఉదాహరణ అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్
- భూముల అమ్మకంపై అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్,మార్చి 04(వార్త వేదిక సూర్య):** ప్రతి అంశంలో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకం పై కూడా తన నాలుక ను మడత పెట్టి నిస్సిగ్గుగా నిధుల సమీకరణ కోసం వేలాల బాట పట్టిండు. భూముల వేలం పై మారిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరి వేసుకునే పరిస్థితి నెలకొన్నది. "ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని" నాడు పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కార్చిండు.


మిగతా 2లో..



# ప్రజా భవన్ ముందు రాష్ట్ర మాజీ సర్పంచుల నిరసన

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ సర్పంచులు ప్రజా భవన్ ముందు మంగళవారం నిరసన మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర ఇంచార్జ్ గాందేయవాది ఓ మీనాక్షమ్మ మా సర్పంచ్ల గోడు వినిపించుకోండి, ప్రభుత్వం ద్వారా మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ఇప్పించండి,గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసినం, అప్పు ఇచ్చిన

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ఘనంగా శతఘటాభిషేకం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 4,(వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని బసవలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శతఘటాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయంగా పవిత్ర జలాలను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో శివలింగానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకొని భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, మాజీ, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం , సిద్ధగోని మహేష్, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేష్ , కొండమడుగు చంద్రయ్య , కప్పల ప్రేమ్ కుమార్, జింకల జయసూర్య, గాజుల కళావతి, ఒంటెద్దు యాదయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా మాకోలు శ్రీనివాస్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 4, (వార్త వేదిక సూర్య):** అఖిల భారత యాదవ మహసభ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామానికి చెందిన మాకోలు శ్రీనివాస్ యాదవ్ నియామకం అయ్యారు . జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండె బోయిన అయోధ్య యాదవ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకు అతీతంగా 18 శాతం ఉన్న యాదవులకు జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ,ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరుతూ, యాదవులు అందరు సంఘటితం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండు జంగయ్య యాదవ్, ముత్యాల వెంకటేష్ యాదవ్, ఉడుతల శంకర్ యాదవ్, శ్రీరామ్ సాయి యాదవ్, బట్టు శ్రీనివాస్ యాదవ్, ముద్దం మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి

**- పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు**

**- తెలిపిన ప్రియదర్శిని మేడి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 04(వార్త వేదిక):** ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని ఆమె కోరారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, మార్చి 04( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర రోడ్డు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంగళవారం నాడు డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి



ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాజన్నగూడెం - మోత్కూరు రోడ్డు అధ్వాన్నంగా ఉందని తెలియ జేయగా మంత్రి సానుకూలంగా స్పందించి రోడ్డు పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటానని క్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్.యాదగిరి ఉన్నారు.



శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

# సమ్మక్క-సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు.

పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగుతుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు.

అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖ తో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరి ంచేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. CAMPA పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపా డాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభి వృద్ధి చేయాలని.. అర్బన్ పార్క్‌ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మారా లను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు.

వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,891 కోట్ల బకాయిలు చెల్లించండి

మొదటి పేజీ తరువాయి..

**4 వేల మెగావాట్ల మంజూరును పునరుద్ధరించండి**

తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో నాలుగు వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని తాము ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు.

పౌరసరఫరాల శాఖ బకాయిల విడుదల, 4 వేల మెగావాట్ల మంజూరు పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# రూ. 30వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం

మొదటి పేజీ తరువాయి..

తాము అధికారంలోకి వస్తే ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము అంటూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి ఇపుడు వేల కోట్ల విలువైన భూములను అగ్రాస్ వేసేందుకు తెరలేపిండు

ప్రభుత్వ భూములను అమ్మబోమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ లో ప్రకటించి మూడు నెలలైనా గడవక ముందే విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారు. పవిత్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలను నీటి మూటలు చేస్తూ, నిధుల సమీకరణ పేరుతో ఇప్పుడు నిస్సిగ్గుగా భూములను అడ్డికి పావుశేరుకు అమ్ముతుండటం కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతున్నది. మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియమకానికి (ఆర్ ఎఫ్ పి) గత నెల 28న టెండర్లు పిలవడం దిగజారుడు తనానికి పరాకాష్ట.

కంచ గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25 పరిధిలోని 400 ఎకరాలను బ్యాంకర్లకు తనఖా పెట్టిన సమయంలో ప్రభుత్వం 25 కోట్లకు ఎకరం చొప్పున రూ.10వేల కోట్లు ఇప్పటికే సమీకరించింది. ఇప్పుడు ఇదే భూమిని వేలం వేసి దాదాపు రూ.30వేల కోట్లను సమీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఒకవైపు బ్యాంకులో తనఖా పెట్టడం, మరోవైపు తనఖా పెట్టిన అవే భూములను వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం.

డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కపట బుద్ధిని ఆధారాలతో సహా బయటపెట్టాను. జూన్ 26, 2024 నాడు విడుదల చేసిన జీవో ఎంఎస్ 54తో ఎకరానికి 75 కోట్ల చొప్పున మొత్తం 30వేల కోట్ల విలువైన భూములను అమ్ముతున్నారని నేను అసెంబ్లీలో నిలదీస్తే.. అలాంటిదేమి లేదని, టీజీఐఐసీకి చేస్తున్న బూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు. నిండు సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు తప్పుడు సమాధానం చెప్పి, సభను, సభ్యులను తప్పుదోవ పట్టించారు. అసెంబ్లీ అయ్యిందో, లేదో వెంటనే అదే భూమిని తనఖా పెట్టి రూ. 10వేల కోట్ల రుణం తెచ్చుకున్నరు. మల్లా అసెంబ్లీ మొదలయ్యే లోపే ఇప్పుడు అదే భూమిని అమ్మకానికి టెండర్లు పిలుస్తున్నరు. అధికారంలోకి రాగానే దివ్యమైన రాష్ట్రాన్ని దివాలా దివాలా అని దిగజారుడు రాజకీయాలు చేశారు. బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని, ప్రతిష్టను బజారు కీడ్చారు. మూసీ సుందరీకరణ, హైడ్రా అంటూ లేనిపోని భయాందోళనలు సృష్టించి హైదరాబాద్ బ్రాండ్ ను దెబ్బతీసారు. మొత్తంగా బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణను మీ 14నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారు. తలాతోకలేని విధానాలు, నిర్ణయాల వల్ల రాష్ట్ర రాబడి తగ్గడం వల్ల చివరకు ప్రభుత్వ భూములను అమ్ముకొని ఆదాయం సమకూర్చుకునే స్థాయికి దిగజారారు. ఆ భూములను అమ్ముకోవాలన్నా మీకు, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ గారు పదేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధిని ప్రచారం చేసుకోకతప్పడం లేదు. ఒకవైపు తెలంగాణ దివాలా తీసిందంటూనే, మరోవైపు మీరు రూపొందించిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్ (ఆర్ ఎఫ్ పి)లో ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్దిలో తెలంగాణ రోల్ మోడల్ అయ్యిందని, ఇండస్ట్రియల్ పాలసీ దేశానికే తలమానికం అని పేర్కొన్నారు.

2011-12 లో 3.6లక్షల కోట్లుగా ఉన్న జీఎస్డీపీ, 2020-21 నాటికి 11.5 కోట్లకు చేరిందని, దేశంలోనే అత్యధిక ఎకనమిక్ గ్రోత్ నమోదు చేసిందని స్పష్టంగా తెలిపారు. భూములు అమ్ముకోవడానికి డాక్యుమెంట్ల రూపంలో చెబుతున్న తెలంగాణ అభివృద్ధి గణాంకాలను, బహిరంగంగా ఎందుకు ఒప్పుకోవడం లేదు రేవంత్ రెడ్డి గారూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధి మీరు ఎంత ప్రయత్నం చేసి దాచినా దాగదు.

అసత్యాలు ప్రచారం చేయడం, ప్రతిపక్షాలను బుకాయించడం వంటివి ఇకనైనా మానుకోవాలని హితవు పలుకుతున్నా. భూములు అమ్మబోమని ప్రజలను, అసెంబ్లీని సైతం తప్పుదోవ పట్టించినందుకు యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అమ్మితే స్మశానానికి కూడా జాగ ఉండదన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు స్మశానాలకు భూములు ఎక్కడ పుట్టిస్తారో చెప్పాలి.

## బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం

(మొదటి పేజీ తరువాయి)

లెక్కకట్టి ఆన్ లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమే.

నిర్మాణ రంగంలో సిమెంట్ కున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్ కు వెన్నుపోటు పొడవడమే. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతాం.

## సామాజిక సేవలో యువత పాలుపంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సేవ చేయడానికి ముందు వచ్చే యువకులతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, గట్టుపల్లి నర్సిరెడ్డి, పానుగంటి వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి, నేతాళ్ల కొండల్, దామెర యాదగిరి, కొమ్ము బిక్షం, విరామల్ల సందీప్, ఏరెడ్ల నారాయణ రెడ్డి, అంగిరేకుల పాండు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ ముందు రాష్ట్ర మాజీ సర్పంచుల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వారితో వేధింపులకు గురై కొంతమంది సూసైడ్ చేసుకున్నారు. కొంతమంది చచ్చే కాలం ఉంది, రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు అయోమయానికి గురవుతూ చాలా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో చిన్నాభిన్నమైనాయి. నేటి వరకు సర్పంచ్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి, ఇది ప్రభుత్వ హత్యలుగా గుర్తించాలని కోరుతున్నాము. మా పదవి కాలం పూర్తయి సంవత్సరం దాటిన మాపట్ల నిర్లక్ష్యం జరుగుతుంది, ఎంపీడీవో మొదలుకొని గవర్నర్ వరకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, అదే విధంగా ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి వరకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, శాంతియుత మార్గంలో అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన అయినా ప్రభుత్వం మా పట్ల జాలి దయ చూపడం లేదు, మీరైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రితో మాట్లాడి మా బాధను ఆలకించి మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ఇప్పించి, సర్పంచుల ఆత్మహత్యల నుండి కాపాడాలని మీకు ప్రాధేయ పడుతున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కేశబోయిన మల్లయ్య, మేడబోయిన గణేష్, జేఏసీ నాయకులు పక్కిర బీరప్ప, నిర్మల్ జిల్లా అధ్యక్షులు వినోద్ అంజయ్య గౌడ్, బొట్ల రవీందర్, మన్నె పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.



బ్రహ్మోత్సవాలలో స్వామివారి ప్రత్యేక దృశ్యం

# పర్యాటక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

టెంపుల్ టూరిజం, స్పిరిచ్యురల్ టూరిజం అభివృద్ధి కోసం పర్యటక శాఖ రూపొందించిన ప్రతిపాదనలకు అనుగుణంగా బడ్జెట్లో తగిన ప్రాధాన్యతను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.

పర్యాటక అభివృద్ధిలో భాగంగా టూరిజం శాఖకు కేటాయించిన ప్రాంతాలు అత్యంత విలువైన ఆస్తులుగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదని అన్నారు. వాటిని నిర్దేశిత కాలంలో అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా వినియోగంలోకి తీసుకురావడం వల్ల రాష్ట్రానికి ఆదాయ వనరులు వస్తాయన్నారు.

పి పి పి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులను చేపట్టడానికి రాష్ట్రంలో చాలా మంది ఆసక్తిగా ఉన్నారని చెప్పారు. పిపిపి పద్ధతిలో చేపట్టే పర్యాటక ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే పీపీపీ పద్ధతిలో నడుస్తున్న టూరిజం ప్రాజెక్టుల నుంచి రావాల్సిన ఆదాయం ప్రభుత్వానికి రాని యెడల వాటిని సమీక్షించాలని సూచించారు. ప్రాజెక్టుల వారీగా సమీక్షించి ప్రభుత్వానికి ఆదాయం తీసుకురావడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.

నగర ప్రజలు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి అనుగుణంగా హైదరాబాద్ నగరం చుట్టూ అటవీ శాఖ 59 బ్లాక్‌లను గుర్తించి అర్బన్ పార్కులుగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని, టూరిజం శాఖ కూడా కొత్త ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ అనేక రకాలుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఫారెస్ట్, టూరిజం శాఖలు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

వర్క్ ఫ్రం హోం పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్వేర్ ఇండస్ట్రీ పరిసర ప్రాంతాల్లో టూరిజం శాఖ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ కొత్త ప్రాజెక్టులను తీసుకురావాలని సూచించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగులు అక్కడికి వచ్చి పని చేసుకోవడానికి కావలసిన ఆహ్లాదకరమైన వాతావరణం, వసతులు, తగిన భద్రత, వైఫై సౌకర్యం ఉండే విధంగా డిజైన్ చేసుకోవాలన్నారు.

ఇలాంటి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు నిత్యం ఇంట్లో ఉండి పని చేస్తున్నామన్న ఫీలింగ్ ను దూరం చేసిన వారమవుతామని వివరించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న హరిత హోటల్స్ నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులు పెద్ద ఎత్తున హరిత హోటల్స్‌ను వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

నష్టాల్లో నడుస్తున్న హోటళ్ళను లాభాల బాటలోకి తీసుకురావడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్, టూరిజం డైరెక్టర్ హనుమంతు జెండగే తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# పట్లోళ్ల కార్తీక్ రెడ్డి క్రికెట్ లిగ్ పేరుపై మ్యాచ్‌ను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** పట్లోళ్ల కార్తీక్ రెడ్డి క్రికెట్ లిగ్ పేరుపై మ్యాచ్ ప్రారంభించి విన్నర్ కి రన్నర్ కి రాజేంద్రనగర్ ఇన్చార్జ్ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా కప్పులను అందించారు. ముందుగా కాటేదాన్ 11 కెప్టెన్ సంతోష్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 179 చేయగా జై హనుమాన్ 11 టీం కెప్టెన్ నోముల సతీష్ 20 ఓవర్లలో 179 చేయగా సూపర్ ఓవర్ లో జై హనుమాన్ 11.6 బంతులలో 17 పరుగులు చేయగా కాటేదాన్ 11. 6 బంతుల్లో 6, పరుగులకే పరిమితమై చేతులెత్తేయడంతో ఈ మ్యాచ్ విన్నర్. జై హనుమాన్ 11 టీం కెప్టెన్ నోముల సతీష్ కు విన్నర్‌గా ప్రకటించడం జరిగింది. రన్నర్‌గా కాటేదాన్ 11 టీం కెప్టెన్ సంతోష్ ప్రకటించారు. విజేతగా నోముల సతీష్‌ను రన్నర్‌గా సంతోష్‌ను ప్రకటించి వారికి కప్పులు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాగే యువత అన్ని విభాగాల్లో అన్ని ఆట పోటీల్లో చురుగ్గా పాల్గొని ఆటలే కాకుండా రాజకీయాల్లో కూడా ధైర్యంగా ముందు రావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకి, యువతకు తాను బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటానని ధైర్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, నోముల రాము యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, అశోక్ కుమార్, సోమ సందీప్ గుప్తా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైస్ కెప్టెన్లు శివ పవన్ లతోపాటు అక్కెం రాఘవేంద్ర యాదవ్, మైసిరెడ్డి గుమ్మడి కుమార్, రాజు, అరుణ్ ముదిరాజ్, సురేష్, వెంకటరమణ, భాస్కర్ నేత, మల్లేష్ నేత, రామకృష్ణ, అనిల్, సునీల్, సింహాద్రి క్రికెట్ అభిమానులు బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటాలు వర్ధిల్లాలి

**నరసింహుల పేట, (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట స్పూర్తితో స్త్రీ పురుష సమానత్వంకై ఉద్యమించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవంలోభాగంగా ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో నరసింహుల పేట మండలం పడమటి గూడెం గ్రామంలో ర్యాలీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఉద్దేశించి ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నరసింహుల పేట మండల కార్యదర్శి కామ్రేడ్ చిర్ర యాకమ్మ మాట్లాడుతూ నాడు మహిళలు రొట్టె కావాలి రోజా పువ్వు కావాలి ప్రేమ కావాలి అనే ఉద్దేశంతో లారీ జెట్కిన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగించి మహిళల హక్కులను సాధించుకోవడం జరిగింది నేడు మహిళలను వంటింటి గృహిణిగా ఆట బొమ్మల వస్తువులుగా మార్చేసి పురుష అహంకారంతో వంటికి పరిమితం చేయాలని పురుషాధిపత్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న అణిచివేత కొనసాగుతూనే ఉందని మహిళలపై దాడులు అత్యాచారాలు చిన్నపిల్లలపై సైతం అత్యాచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నాటి పోరాట స్పూర్తితో స్త్రీ పురుష సమానత్వంపై ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ఈ భద్రమ్మ ముత్తమ్మ ఉపేంద్ర రాములమ్మ ఎల్లమ్మ సుశీల రామతర ఎంకమ్మ సుభద్ర సోమమ్మ ఉప్పలమ్మ సీతమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మణికొండలో ప్రజల సమస్యల పరిష్కరించేందుకు బీఆర్ఎస్ చొరవ

**- మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు, కార్యకర్తలు గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్కు ప్రజల తరపున మద్దతు లభిస్తుందని ఆయన వివరించారు. పుప్పాలగూడ పరిధిలోని పెంటయ్య నగర్ 1, 2 ప్రాంతాలలో ఇరుకుగా ఉన్న వీధివీధికి తిరుగుతూ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అసంపూర్తిగా ఉన్న చిన్న పాటి రహదారులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేని, కుప్పతొట్టిగా కుప్పలు కుప్పలుగా చెత్తాచెదరం పడి ఉండి దోమల బెడదతో తీవ్ర ఇబ్బందిగా ఉందనీ, మంచినీటి సరఫరా కూడా సరిగా లేనందువల్ల ఇక్కట్ల పాలౌతున్నామని ప్రజలు తెలుపుతున్నారన్నారు.

ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానికంగా ఉన్న హెూటల్‌కు సంబంధించిన చిమ్నీల ద్వారా వచ్చే వేడి ఆవిరి వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్నారని, అనుమతి లేకుండా వంట గ్యాస్ సిలిండర్ల మార్పిడి పెద్ద ఎత్తున చురుకుగా సాగుతుందన్న విషయం గమనించినట్లు తెలిపారు. అగ్ని మాపక వాహనము కూడా వెళ్ళలేని ఆ ఇరుకు సందుల్లో గ్యాస్ మార్పిడి వల్ల అనుకోని ప్రమాదం జరిగితే అక్కడ నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న సంగతి గమనించి, ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం వాటిల్లక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.





ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి లతా గౌడ్,గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ఉపేందర్ నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, మాల్యాద్రి నాయుడు, బండమీది మల్లేష్, కిరణ్ యాలాల, కృష్ణ రాజీ, సుమనళిని, భాను చందర్, కందాట ప్రవీణ్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ పోటీలలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మహావీర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ లో భాగంగా కాలేజీలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ కాలేజీ నుంచి వచ్చి ఇక్కడ వివిధ ఆటల పోటీలలో పాల్గొంటున్న విద్యార్థి విద్యార్థులు అందరికీ స్వాగతిస్తూ ఇంత మంచికార్యాన్ని నిర్వహిస్తున్న మహావీర్ యాజమాన్యాన్ని అభినందిస్తూ మరో సారి గెలుపు ఓటమితో కూడిన స్ఫూర్తితో ముందుకు వచ్చిన విద్యార్థులకు యువకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కాలేజీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ధనుంజయ, చైర్మన్ జయలక్ష్మి, ప్రిన్సిపల్ ఉషాశ్రీ ఫిజికల్ డైరెక్టర్ సైదయ్య, మల్లికార్జున్, శ్రీకాంత్ రెడ్డి, పాండు, పలు కాలేజీల అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్య జ్యోతి పథకాన్ని అమలు చేయాలి

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విద్య జ్యోతి పథకాన్ని తప్పకుండా అమలు చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా 11 వ డిక్లరేషన్ విద్య జ్యోతి పథకం ప్రకటించిన విషయం అందరికీ తెలుసని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినప్పటికీ ఈ పథకం మాత్రం ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 10 వ తరగతి అయితే రూ.10 వేలు, డిగ్రీ పాస్ రూ.25 వేలు, పీజీ పాస్ అయితే రూ.లక్ష, ఎంఫిల్, పీహెచ్‌డీ పాస్ అయితే రూ.5 లక్షలు ఇస్తానని ప్రకటించారని, ఆ హామీ అమలు చేయడం లేదన్నారు.



ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తానన్న డబ్బులు తక్షణమే ఇవ్వాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.






# పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిసిపి

**పాలకుర్తి,(వార్త వేదిక సూర్య):** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, సిబ్బందికి తగు సూచనలు చేసి, మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసి ప్రిన్సిపాల్ తో, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సూచనలు చేసారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.వారి వెంట, పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, లింగ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల సంబరాలు..

**పెద్ద శంకరంపేట వార్త వేదిక సూర్య మార్చి4**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలుపొంది చరిత్ర సృష్టించారని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపును పురస్కరించుకుని నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత మూడో ప్రాధాన్యత ఓటు లెక్కించిన తర్వాతనే స్పష్టత వచ్చేదని కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య నీ భారీ మెజారిటీతో గెలిపించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘం అయినటువంటి తపస్ కార్యకర్తలు ఉపాధ్యాయ సోదరుల కు మల్కా కొమరయ్య గెలుపుకు కృషి చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండల శ్రావణ్.. బుగుడాల కృష్ణ.. సుకుమార్ ..సురేష్.. రాజు పటేల్.. నార్సింగ్.. కృష్ణ ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో రెచ్చిపోయిన ఏటీఎం దొంగలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఏటీఎం దొంగలు రెచ్చిపోయారు. డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ వద్ద ఎస్‌బీఐ ఏటీఎంలోకి ముఠా సభ్యులు చోరబడ్డారు. ఏటీఎం పగళగొట్టడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఎంతకూ తెరుచుకోక పోవడం, పెట్రోల్ పోసి దుండగులు నిప్పు పెట్టారు. మంటల్లో మిషన్, 7 లక్షల కరెన్సీ నోట్లు కాలి బూడిద అయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు హర్షణీయం

**- మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ కొండకల్ల నరేందర్ రెడ్డి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బీజేపీ పార్టీ పట్ల రోజురోజుకు అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత పెరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ కొండకల్ల నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ఉపాధ్యాయురాళ్లకు స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా కొండకల్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు.



అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లోనూ బీజేపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్, జై సిద్ధప్ప, సి బీరప్ప, హంస, రాజన్న, బి శివకుమార్, కే శ్రీనివాస్ రెడ్డి, బి రవి కాంత్ రెడ్డి, ఆనంద్ రావు, రాజేష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

# నేటి నుండే ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు

### పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి :
### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 04(వార్త వేదిక):** నేడు నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు, పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మార్చి5 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష సమయం తెలుసుకుని ప్రతి ప్రశ్న క్లియర్ గా రాయడం కోసం అరగంట కొకసారి బెల్ తో సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలాంటి పరికరాలు అనుమతి లేదని తెలిపారు. భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగునట్లు, జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు, 12,558 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలలో, ప్రథమ సంవత్సరం 6208, ద్వితీయ సంవత్సరం 6350, మొత్తం 12,558 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకు 29 చీఫ్ సూపరెండెంట్లు, 29 శాఖల అధికారులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానుకూలంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని, నిరంతర విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని, పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలలో అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం, ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇంటర్మీడియట్ విద్యాధికారి రమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు అప్పగించాలి

### - బా.జ.పా.జిల్లా నాయకులు
### ఏనుగు జితేందర్ రెడ్డి

**మోత్కూరు మార్చి 04 (వార్త వేదిక సూర్య)**
గత ప్రభుత్వం మోత్కూరు మండల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వారికి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడారు.

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జామ చెట్ల బావి ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వే నెంబరు 151లో మోత్కూరు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులకు 28 మందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి జిల్లా కలెక్టర్ నుండి పట్టాలు అందజేసిందని.. కానీ నేటి పాలకుల నిర్లక్ష్యంతో జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్లు వారు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్ల విషయంలో సమస్యలు ఏమి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే మందుల




సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వృత్తి ధర్మం పాటించే జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మంచిది కాదన్నారు. జర్నలిస్టు వృత్తిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, వారి అభ్యున్నతికి పార్టీల కతీతంగా రాజకీయాలు పక్కకు పెట్టి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లాట్లను అప్పగించడంతో పాటు వారికి ఇందిరమ్మ ఇళ్ళు కూడా మంజూరు చేయాలని జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు వారు చేసే ఏ ఉద్యమానికైనా తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు.

ఈ సమావేశంలో బా. జ.పా. మండల అధ్యక్షులు గుదె మధుసూదన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు గుంటి సతీష్, రాదారపు మల్లేష్, సీనియర్ నాయకులు అండెం సుధాకర్ రెడ్డి, బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకి మంత్రులు రాక

- అప్రమత్తంగా ఉంటూ, బందోబస్తు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ

**యాదాద్రి భువనగిరిజిల్లా బ్యూరో, మార్చి 04(వార్త వేదిక సూర్య):** మార్చి 01 నుండి 11 వరకు జరిగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నంసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాక సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ ఈఓ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ శాఖ, దేవాదయ శాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.



భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను, సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, సిపిఆర్ బృందాలను ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను, శానిటేషన్ పనుల కోసం పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలి: ఎస్.ఐ మల్లయ్య

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**రామన్నపేట, మార్చి 04(వార్త వేదిక సూర్య):**
మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని ఎస్సై పి మల్లయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ హిందూ కళాశాల ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ త్వరలో రాబోయే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాసి ఫలితాలు సాధించాలని తల్లి దండ్రుల కళల్ని నిలబెట్టాలని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. చదివే అన్నింటికీ మూలమని ఉన్నతంగా చదివి జీవితంలో మంచి స్థానంలో ఉండాలని అన్నారు. ఉన్న తక్కువ సమయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టులో 153 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరై పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా



రాజు, మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకురాలు పొట్ల చెరువు గాయత్రి, దామెర వంశీకృష్ణ, బోనగిరి సాయి, గట్టు గోపిక, ఈటెల్లి నిషి, కొండగడప చరణ్, సంతోష్ నాయక్, నీల స్ఫూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ డే ఉత్సవాలలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మోత్కూరు మార్చి 04 (వార్త వేదిక సూర్య):**
నేషనల్ సైన్స్ డే ను .పురస్కరించుకొని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన వర్ధిని సంస్థ నిర్వహించిన మండల స్థాయి సైన్స్ డే ఉత్సవాలలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు వివిధ కేటగిరిలలో అత్యధిక బహుమతులు గెలుచుకున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు'ఫాదర్ ఎం.తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అందులో భాగంగా వ్యాస రచన విభాగంలో జి. రుచిత ప్రథమ, పద్యపఠన విభాగంలో కే పౌర్ణమి ప్రథమ, పి మైత్రి తృతీయ, పాటల పోటీ విభాగంలో ఎస్ శ్రీనిధి, ఎల్ బన్ను ప్రథమ, వేషధారణ విభాగంలో పేయ్ ప్రేమ్ చంద్ ప్రథమ, జి నికిత తృతీయ డ్రాయింగ్ విభాగంలో కె ప్రేమ్ కుమార్ ద్వితీయ, ఎస్ అభిగేల్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారని ,అదేవిధంగా సైన్స్ డే రోల్ ప్లే విభాగంలో కూడా ప్రథమ బహుమతిని గెలుచుకున్నట్లు తెలిపారు.వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ఫాదర్ తానయ్య, తో పాటు పాఠశాల సైన్స్ టీచర్స్ యన్ కృష్ణ, ఎం లుర్దు మేరీ, వి లక్ష్మీ భవాని పి.ఈ.టి యాదయ్య ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.






# స్థానిక ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

**వలిగొండ మార్చి 4 (వార్తావేదిక సూర్య):** స్థానిక ఎన్నికల్లో యాదవ్ లకు 18 శాతం రిజర్వేషన్ కల్పించి జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు రిజర్వేషన్ కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏడుమేకల అశోక్



యాదవ్‌ను, ఉపాధ్యక్షులుగా మాకోలు శ్రీనివాసు యాదవ్‌లను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు అందరూ సంఘటితం కావాలని, తమ హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు జంగయ్య యాదవ్, ముత్యాల వెంకటేష్ యాదవ్, ఉడుతల శంకర్ యాదవ్, శ్రీరామ్ సాయి యాదవ్, బట్టు శ్రీనివాస్ యాదవ్, ముద్దం మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో
# రికార్డుల పరిశీలన

**వలిగొండ మార్చి 4 (వార్తా వేదిక సూర్య):** మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్మాణాధికారి శోభారాని పాల్గొని రికార్ధులు పరిశీలించి కార్యాలయంలో అధికారులతో సమీక్ష



సమావేశం నిర్వహించినారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య, మండలంలో 2025 -26 సంవత్సరంలో చేపట్టబోయే పనులకు యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. అనంతరం నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సందర్శించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి , ఎంపీవో కేదారీశ్వర్, పంచాయతీ రాజ్ ఏ ఈ సందీప్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామీ కళ్యాణం

**వలిగొండ మార్చి 4 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామీ ఆలయంలో మంగళవారం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదం పండితులు డింగిరి శేషాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం కోడితల అశోక్ దంపతుల సౌజన్యంతో అన్నదానం ఏర్పాటు



చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సామ రాం రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 04-03-2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 13,21,685/-**

**శ్రీ స్వామి వారికి 700 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 35,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 31,112/- |
| కైంకర్యములు | - | 1800/- |
| సుప్రభాతం. | - | 1,000/- |
| బ్రేక్ దర్శనం. | - | 91,500/- |
| వ్రతాలు | - | 40,800/- |
| వాహన పూజలు | - | 2,900/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 10,350/- |
| పాతగుట్ట | - | 22,350/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,26,500/- |
| యాదఋషి నిలయం | - | 40,936/- |
| సువర్ణ పుష్పార్చన | - | 45,8000/- |
| శివాలయం | - | 6,800/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 673,650/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 30,337/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 10,000/- |









# పింగళి శ్రీపాల్ రెడ్డి విజయంపై పి.ఆర్.టి.యు. హర్షం

**మోత్కూరు మార్చి 04 (వార్త వేదిక సూర్య):** వరంగల్ , ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో . పి.ఆర్.టి.యు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల స్థానిక పి.ఆర్.టి.యు.స్థానికులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు ధర్మరపు వెంకటయ్య, ఇండ్ల రాం ప్రసాద్ , ఎదుళ్ల సుధీర్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు గాదే వేంకటేశ్వర్లు, పసునూరి సుధాకర్ , పురుగుల రాములు, అక్కేనపల్లి రాంబాబు ,వీరవెల్లి ప్రవీణ్, మహిళ ఉపాధ్యారాలు మర్రి జయశ్రీ, కదారి నర్సయ్య, రవీందర్ రెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి మార్చి 4(వార్త వేదిక సూర్య):**
మండలంలోని కను ముక్కుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో22వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభ మయ్యాయి. ఆలయంలో బ్రహ్మోత్సవాంగ స్వప్నం, పుణ్యావాచనం ,క్షీరాభిషేకం,



పుష్పాలంకరణ, సహస్రనామార్చన , మహా నైవేద్యం , ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. గట్టు పాండురంగారెడ్డి- స్వరూప దంపతులచే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి , కోట అభిలాష్ రెడ్డి శ్రీజ రెడ్డి, కోట సత్తిరెడ్డి , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తపు గాయాలతో వ్యక్తి మృతి

**- భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు**

**చిట్యాల, మార్చి 04(వార్త వేదిక సూర్య):** ఇంట్లో రక్తపు గాయాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మాదరబోయిన ముత్యాలు తండ్రి పాపయ్య, వయస్సు 54 సంవత్సరాలు, వృత్తి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. అయితే అతనికి గత రెండు రోజులుగా ఆరోగ్యం బాగా ఉండకపోవడం వలన ఇంటి వద్దనే ఉంటున్నట్లు, రోజువారీగా ఈ రోజు కూడా పనికి వెళ్లకుండా ఒక్కడే ఇంటి దగ్గర ఉండగా, అతని భార్య మాధరబోయిన లక్ష్మి ఉదయం పనికి వెళ్లగా సాయంత్రం సుమారు 04:00 గంటల సమయంలో తన ఇంటి పక్కన వారి




అయిన శ్రీశైలం తండ్రి అంజయ్య అతను కింద పడి ఉన్నట్లు అతని భార్య కి సమాచారం అందించగా, వారు వచ్చి చూడగా తన భర్త తలకు బలమైన రక్తగాయంతో తన ఇంట్లో చనిపోయి ఉన్నాడని, తన భర్త ఆరోగ్యం బాగా ఉండటం ఉండకపోవడం వలన కళ్ళు తిరిగి కిందపడి చనిపోయి ఉండవచ్చు అని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు వ్రాసే విద్యార్థులకు శుభాశీస్సులు..

**- మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్**

**మోత్కూరు మార్చి 04( వార్త వేదిక సూర్య):** ఈ నెల 5 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు ఆత్మ విశ్వాసంతో వ్రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో అల్ ది బెస్ట్ చెప్పారు. ఇంటర్మీడియట్ విద్య పునాది లాంటిదని పరీక్షలు మంచిగా వ్రాసి తల్లిదండ్రులకు , గురువులకు మంచి పేరు తేవడంతో పాటు ఉన్నత విద్యకు భవిష్యత్ లాంటిదని కిషోర్ కుమార్ అన్నారు.





# ఈ నెల 9న జరిగే పద్మశాలి మహాసభ విజయవంతం చేయండి

**- రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్ధపు మురళి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మార్చి 04(వార్త వేదిక):** హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే 17వ అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు పద్మశాలి సంఘం సోదరులు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్ధపు మురళి కోరారు.

మంగళవారం నాడు రామన్నపేట మండలంలోని సిరిపురం పద్మశాలి సంఘ భవనంలో రామన్నపేట పద్మశాలి సంఘం మండల ధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. అనంతరం అధ్యక్షులు కమర్ధపు మురళి మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో హక్కుల సాధనకు పద్మశాలీలు ఏకతాటిపైకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, యువజన సంఘం ఆలిండియా అధ్యక్షులు అవారు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, రామన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్, మండల నాయకులు గంజి రంగయ్య, పున్న వెంకటేశం, పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, పున్న రమేష్, రచ్చ యాదగిరి, సిరిపురం మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రవ్వ పాండు, కోడి పాండు, పున్న అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

**మోత్కూరు .మార్చి 04 (వార్త వేదిక సూర్య):**
క్షేత్ర స్థాయి పరిశీలన పేరుతో అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చెయ్యొద్దని, అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేతకు చేయుత, చేనేత భరోసా, చేనేత బీమా,పథకాలను ప్రవేశపెట్టిందని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మొగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి జియోట్యాగ్ నెంబర్ వేసి అమలు చేశారని, అవి చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోపడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ఆ పథకాలను పునర్ ప్రారభిస్తామని ప్రకటన చేసినప్పటికి, నేటికీ ప్రారంభించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ, కార్మికులను అయోమయానికి గురించేస్తుందని విమర్శించారు. ఇప్పటికే చేనేత శాఖ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి జిల్లాలోని ప్రతి మగ్గాన్ని సర్వే చేశారని, కాని ప్రభుత్వం రీ సర్వే పేరుతో కాలయాపన చేస్తూ,



అమలు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ కోరారు.

# ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గెలుపు పట్ల హర్షం..

**మోత్కూరు మార్చి 04 (వార్త వేదిక సూర్య):** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా బడుగు,




బలహీన వర్గాలకు చెందిన మల్క కొమురయ్య గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మోత్కూరులో మంగళవారం నాడు శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వాత్రంత్రం 77 సం... దాటినా అగ్రకులాల చేతిలో బీసీలు ఇంకా అణిచివేత గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాబోయే ఏ ఎన్నికలు వచ్చిన జనరల్ స్థానాలలో బీసీలు ఐక్యంగా ఉంటే బీసీలు రాజ్యాధికారం సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు దామరోజు సత్యనారాయణ, మర్రి ఆనందం, కట్ట రామలింగం. అల్లె యాదయ్య, సజ్జనం పాండు, వల్లాల నర్సింహ్మా, అల్లె యాదయ్య, ఇటికాల కుమార్, సజ్జనం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఏ.ఐ.ఎస్.ఎఫ్ డిమాండ్**

**మోత్కూరు, మార్చి 04( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ తరహాలో ముందస్తు అడ్మిషన్ల ను చేపడుతుందని ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు ఈ మేరకు మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠ శాలలు రాష్ట్ర విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలకు సంబంధించిన పిఆర్వోలతో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని, ఈ విద్యా సంవత్సరం పూర్తికాకముందే ఎస్.ఎస్.సి. పరీక్షలు పూర్తికాకముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల్ని అడ్మిషన్లకో బలవంత పెడుతున్నా యని వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కార్పొరేట్, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు చందు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**వలిగొండ మార్చి 4 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామానికి చెందిన కోల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన 40 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేష్ మంగళవారం బాధితురాలికి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధాన కార్యదర్శి లోడే శ్రీకాంత్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఏనుగు అంజిరెడ్డి, నరసింహ, కళ్లెం అచ్చిరెడ్డి, కోల దశరథ, కందడి భూపాల్ రెడ్డి, దయ్యాల ఐలయ్య, దొడ్డారపు పెంటయ్య, సీలోజు బుచ్చయ్య, కల్లూరి పాపయ్య, మద్దెల చంద్రయ్య, కందడి శ్రీనివాస్ రెడ్డి, మద్దెల వెంకటేష్, శ్యామల వెంకటేష్, కల్లూరి శేఖర్, కోల వెంకటేష్, దయ్యాల కృష్ణ, గుణగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 04(వార్తావేదిక సూర్య):** మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తోటి ఫోటోగ్రాఫర్ రామకృష్ణకు మండల మరియు జిల్లా మరియు రాష్ట్ర సహకారంతో రూ. 233100/- రూపాయల ఆర్థిక సహకారం యూనియన్ నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిడి మాధవ రెడ్డి,



జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హరి రెడ్డి, కోశాధికారి తునికి దశరథ, గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, కీసదశరథ, రెడ్డప్ప, యజ్ఞమాచారి మరియు కాటమరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి భాషమల్ల సంతోష్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు రుద్ర గణేష్, సలహాదారులు నాగటి యాదయ్య, మండల అధ్యక్షులు మేడబోయిన ఉపేందర్, ప్రధాన కార్యదర్శి నామిని అశోక్ బాబు, కోశాధికారి శ్రీకాంత్, కుటుంబ భరోసా ఇంచార్జ్ శివ గణేష్, మొగిలి రమేష్, నకిరేకంటి మహేష్, తదితర మిత్రులు పాల్గొన్నారు.

# మైక్ సెట్ బహుకరణ

**వలిగొండ మార్చి 4 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి ఆలయానికి బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి మంగళవారం మైక్ సెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట అయ్యప్ప దేవాలయ కమిటీ ఎన్నిక

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 04(వార్త వేదిక):**
పట్టణ కేంద్రంలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో దేవాలయ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా బైరబోయిన లక్ష్మణ్, వైస్ చైర్మన్ జెల్ల వెంకటేష్, జనరల్ సెక్రెటరీగా కడారి మల్లేష్, సెక్రటరీలుగా జాల శేఖర్ రెడ్డి మస్కు



బాబు, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, సాల్వేరు లింగం, ట్రెజరర్‌గా మోటే గోపాల్, జాయింట్ సెక్రటరీలుగా కందుకూరి దుర్యోధన, కామిశెట్టి చంద్రశేఖర్, గంగాపురం ప్రవీణ్, బోడ మార్కండేయ, కమిటీ సభ్యులుగా కోట నరేందర్, మోటె మల్లేష్, రుద్రా గణేష్, వడ్లకొండ నరసింహ, కునూరు సుధాకర్, పాండురంగ చారి, నామానంది పురుషోత్తం, ఐలాపురం నగేష్, బింగి సైదులు, బెదరకోట లక్ష్మణ్, పల్లపు రవి, లవణ%శీ% ఉపేందర్, ఈతాపుల రాజు, కునూరు నరసింహ, సుర్వి లింగస్వామి, బాకూరి శివ, నూకల రమేష్ లను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలు తెలియజేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు

**మోత్కూరు మార్చి 04 (వార్త వేదిక సూర్య):** సైబర్ నేరాలపై ప్రలందరూ అవగాహన కలిగి ఉండాలని రామన్నపేట సి.ఐ.వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం నాడు పోలీసులు సైబర్ నేరాలపై, మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. డి.నాగరాజు.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

### - పిఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** శాలిగౌరారం మండలం మాదారం గ్రామంలో మంగళవారం నీటి సంఘం మాజీ చైర్మన్ దొంతూరి యాదయ్య మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మాజీ జడ్పిటిసి నోముల వెంకన్న,శాలిగౌరారం మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజుల శ్రీనివాస్ గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి పరుశురాం ప్రత్యేకమైన పూజలను నిర్వహించారు.శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చారి ,ఎల్లయ్య,మాజీ ఎంపీటీసీ మామిడి నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ రేకుల అబ్రహం , మాజీ వార్డ్ నెంబర్ నోముల శ్రీకాంత్, మోదుగు సాగర్ రెడ్డి, మోదుగు చిన్నసాగర్ రెడ్డి, రావుల వెంకన్న ,ఇంధనూరి శ్రీనివాస్ ,మనిమద్దె సతీష్,ఉంద్రాతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టియుటిఎస్ కట్టంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** పి ఆర్ టి యు టి ఎస్ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి అఖండ విజయం సాధించి ఎమ్మెల్సి గా ఎన్నికైన సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ కట్టంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అన్ని




పాఠశాలలో మిఠాయిలు పంచి ఆనందోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మండల విద్యాధికారి శ్రీ అంబటి అంజయ్య ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్ని శ్రీనివాస్, జిల్లా బాధ్యులు చింతల వెంకట్ రెడ్డి, పంతగి విఠల్ కుమార్, మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, సట్టు గోపి, మండల అసోసియేట్ అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలని ఆపలేవు


### పోలీసుల అదుపులో అంగన్వాడి కార్యకర్తలు..

**నాంపల్లి, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే ధర్నాకి వెళ్తున్న తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులను అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ సేవలందిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ఎంతో శ్రమకోర్చి సేవలందిస్తుంటే వారికి శ్రమకు తగ్గ వేతనం లెక ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే అంగన్వాడీ టీచర్లను ఆయాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని ఈరోజు తలపెట్టిన ఇందిరా పార్క్ ధర్నాకి వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలని అక్రమంగా అరెస్టు చేయడం అమానుషం అని అన్నారు. లాఠీలు తూటాలు ప్రజా ఉద్యమాన్ని ఆపలేవని ఎన్ని సమస్యలు నిర్బంధాలు వచ్చినా సిఐటియు కార్మికుల పక్షాన ఉండి కనీస వేతనం అమలైయేంతవరకు పనికి తగ్గ వేతనం అందే వరకు పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు అక్రమ అరెస్టు అయిన వారు నాంపల్లి చంద్రమౌళి,ఎదుళ్ళ తెరిసా, కాసం వెంకటమ్మ, ఉన్నారు



## గాంధీ విజ్ఞాన కేంద్రాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్ ఎంపిక

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4.( వార్త వేదిక సూర్య):** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట సంస్థలు గత మూడు దశాబ్దాలుగా గాంధీ విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అనేక కార్యక్రమాలను ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో నిర్వహిస్తుంది. అందులో భాగంగానే ప్రతి మండలంలో గాంధీజీ కాంస్య విగ్రహాలు మరియు గాంధీ విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేసి గాంధీ విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఉత్తమ ఉపాధ్యాయులు గాంధేయవాది అయిన గాంధారి ప్రభాకర్ ను గాంధీ విజ్ఞాన కేంద్రాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సెక్రటరీ యానాల ప్రభాకర్ రెడ్డి గార్ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గాంధారి ప్రభాకర్ మాట్లాడుతూ నాకు రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలు అప్పజెప్పిన గున్న రాజేందర్ రెడ్డి, యానాల ప్రభాకర్ రెడ్డి ఇతర ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు రాష్ట్రవ్యాప్తంగా పరిచయలు ఉన్నాయని ,ప్రతి ఒక్కరిని కలుపుకుపోయి రాష్ట్ర, జిల్లా, మండల పూర్తి స్థాయి కమిటీలను వేసి ప్రణాళిక బద్దంగా బాధ్యతలను నెరవేరుస్తానని అన్నారు.



# కతాలగూడ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి : సిపిఎం

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):**
11వ వార్డు కతాల్ గూడ స్మశాన వాటిక లో ప్రహరీ గోడ నిర్మాణం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.

మంగళవారం ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. పట్టణంలో 2013లో విలీనమైన మామిళ్లగూడెం గ్రామపంచాయతీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. విలీనం అయిన తర్వాత ఉపాధి హామీ పని కోల్పోయారని ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తూ పట్టణ ప్రాంతాల్లో ఉన్న భూమిలేని పేదలను విస్మరించడం సరికాదని వెంటనే పట్టణ ప్రాంతాల్లో ఉన్న భూమిలేని పేదలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్మశానం కంపచెట్లతో నిండిపోయిందని, స్మశాన వాటికకు వెళ్లడానికి రోడ్డు మొత్తం గుంతల మయం కంపచెట్లు తీవ్ర ఆటంకంగా ఉందని అన్నారు. దేవరకొండ రోడ్డు నుండి స్మశానం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని స్మశాన వాటికకు ప్రహరీ గోడ ,నీటి సదుపాయం, స్నానపు గదులు, దహన వాటికలు నిర్మించాలని డిమాండ్ చేశారు. దేవరకొండ రోడ్డు నుండి మామిళ్లగూడెం మీదుగా నర్సింగ్ బట్ల



రోడ్ వరకు డబల్ రోడ్ సిసి వేయాలని డిమాండ్ చేశారు. అర్బన్ కాలనీలో ఉన్న పార్కు కు ప్రహరీ గోడ నిర్మించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. సాగర్ రోడ్డు నుండి కొత్తపల్లి కాలువ కట్ట వరకు సెంటర్ లైటింగ్, డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం నెల రోజులపాటు సంతకాల సేకరణ, ప్రజలతో గ్రూప్ మీటింగ్స్ ఏర్పాటు చేసి నెలాఖరులో జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా వ్యాప్తంగా వచ్చిన సమస్యలన్నింటి పరిష్కారం కోసం మహా ధర్నా నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం ,పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీమ్, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, కుంభం కృష్ణారెడ్డి, భూతం అరుణ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య ,మారయ్య, సర్దార్ అలీ, విష్ణుమూర్తి, రామకృష్ణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు

# చందనపల్లి చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** చందనపల్లి చుట్టూ గ్రామాలకు యమపాశంలా మారిన చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది. సిపిఎం ప్రజా పోరుబాటలో భాగంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నల్గొండ నియోజకవర్గ ప్రతినిధి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుణ్యమా అంటూ చందనపల్లి,రామారాఓ,సూరారం, పానగల్లు, గ్రామాలకు శాపంగా మారిందని ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని అనేకమంది అవస్థలు పడుతున్నారని అన్నారు. దారినబోయే పాదాచారులు వాహనదారులకు తీవ్రమైనటువంటి ఇక్కట్లు కలుగుతున్నాయని ఆక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోతున్నాయని అన్నారు. తీవ్రమైన పొగ, ఈగలు దోమలు, కుక్కలు, ఊపిరాడాకా చేస్తున్నారని అన్నారు . అధికారులు పరిశీలన చేయాలనీ తెలియజేశారు. ఎన్నికలలో చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగిస్తామని వాగ్దానం చేశాడని సంవత్సరం దాటిన ఎందుకు తొలగించడం



లేదని ప్రశ్నించారు. చెత్త డంపింగ్ యార్డ్ తొలగించే వరకు సిపిఎం పోరాడుతుందని తెలియజేశారు. నల్గొండ జిల్లా సగభాగానికి మంచినీరు అందిస్తున్న పానగలు ఉదయ సముద్రం చెరువు చెత్త డంపింగ్ వలన కలుషితనీరుగా మారిందని ప్రజల జీవితాలతో చెలగాటమాడే ఈ చర్యలు ఏమిటని అన్నారు. అనారోగ్యాల పాలవుతున్న పాలకవర్గాలు పట్టించుకోవా అని ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల కార్యక్రమంలో భాగంగా చెత్త డంపింగ్ యార్డ్ తొలగించే వరకు ఉద్యమ పోరాటాలు నడుస్తాయని అంతిమంగా ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కమిటీ సభ్యులు ఉప్పుల గోపాలు, కొండ వెంకన్న గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య, పండుగ లింగస్వామి, రాములు, శ్రీనివాసు లక్ష్మయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుడు కొత్త అశోక్ కుమార్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ఆర్థిక సాయం అందజేత

**నల్లగొండ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా పెద్ద బండ పట్టణానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొత్త అశోక్ కుమార్ ప్లంబర్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషిని మీద పడి కుడి చెయ్యి తెగి సోమవారం మధ్యాహ్నం అక్కడికక్కడే మృతి చెందారు. వారి మృతి విషయాన్ని కుటుంబ పరిస్థితిని , కే జి కే ఎస్ నల్గొండ అధ్యక్షులు కొండా వెంకన్న , కానా సంస్థ స్థానిక ప్రతినిధి నాతి గణేష్ కి వివరించగా,వారు వెంటనే విషయాన్ని యూఎస్ఏ లో ఉన్న కానా ఫౌండేషన్ వారికి తెలియజేయడం, వారు వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తక్షణమే మంజూరు చేయడం జరిగినది. ఇట్టి 20 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం మృతుని భార్య కొత్త స్వప్న కి కానా ప్రతినిధి బల్లూరి వెంకన్న , కె జి కె ఎస్ నల్గొండ అధ్యక్షులు కొండా వెంకన్న, సొసైటీ అధ్యక్షులు మొగుళ్ల



సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్ అందించడం జరిగింది.

ఈ సందర్భంగా కే జీ కె ఎస్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న మాట్లాడుతూ, ఈ పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికుడు కొత్త అశోక్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు విషయం తెలుపగానే స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున, బాధిత కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు. వారి సేవలు కల్లు గీత కార్మికుల కుటుం బాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గీత కార్మికుల సొసైటీ ఉపాధ్యక్షులు కొత్త సోమలింగం, సముద్రాల మల్లికార్జున్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నర్సింహా ,బొల్లు రవీందర్ కుమార్, కొత్త వెంకటేశ్వర్లు, నల్ల శ్రీనాథ్ ,కొత్త గణేష్ ,రాములు, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలి

### మాదిగ ఉపకులాల వాటా 11% ఇవ్వాలి

### ఎం ఎస్ పి.జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య):** ఆత్మకూరు ఎస్ మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అధ్యక్షతన డప్పుల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ హాజరై మాట్లాడుతూ మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు పీడిత వర్గాలకు అండగా నిలిచి అనేక ఫలితాలు సాధించిన చరిత్ర




ఉందని అన్నారు.అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన జస్టిస్ సెమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయి .అని వాటిని సవరించి ఎస్సీ రిజర్వేషన్లను నాలుగు భాగాలుగా ఏబిసిడిలుగా వర్గీకరించాలని, మాదిగ మరియు ఉప కులాలకు 11 శాతం వాటా కల్పించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, కళానేతలు గంట బిక్షపతి మాదిగ, యాతాకుల ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ములకలపల్లి మల్లేష్ మాదిగ, మారేపల్లి జగన్ మాదిగ బొల్లె పాక మహేష్ మాదిగ, ఎడవెల్లి కార్తిక మాదిగ, బోలెపాక చిరంజీవి మాదిగ, బొలెపాక మూతి లింగయ్య మాదిగ, డప్పు మంగయ్య మాదిగ, ఎల్లయ్య మాదిగ, సూరారపు నాగయ్య మాదిగ,వెంకన్న మాదిగ, పిడమర్తి వెంకటేష్ మాదిగ, బొల్లెపాక మధు మాదిగ మచ్చ సురేష్ మాదిగ, నవీలే వెంకటేష్ మాదిగ, ఎడవెల్లి పండు మాదిగ,సూరి మాదిగ,తదితరులు పాల్గొన్నారు.


## మే 4న నిర్వహిస్తున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య) :**
మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళ వారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాల ,అలాగే మీర్ బాగ్ కాలనీలో ఉన్న నల్గొండ పబ్లిక్ పాఠశాలల్లో నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటు కై మౌలిక వసతులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

కాగా నల్గొండ జిల్లాలో 5 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా , ఈ పరీక్ష కేంద్రాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించగా, పట్టణంలోని ఎస్పిఆర్, నారాయణ, అరబిందో తదితర పాఠ శాలలను సైతం పరిశీలించాలని ఆర్ డి ఓ ను ఆమె



ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వై.అశోక్ రెడ్డి పై మూడు పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న మౌలిక



సదుపాయాలను పరిశీలించారు. నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ బిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# భూమిని కాపాడుకుందాం..

## సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ టి సురేందర్

హైదారాబాద్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య): సేవ్ వాటర్ & ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ సహజ వనరుల సంరక్షణ లక్ష్యంగా డాక్టర్ టి సురేందర్ స్థాపించిన మన సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుంది.

మేధస్సు కలిగిన మానవునితో పాటు సమస్త జీవకోటి ఈ భూమిపై సురక్షితంగా ఆయురారోగ్యాలతో క్షేమంగా సుభిక్షంగా జీవించాలన్నదే ప్రధాన లక్ష్యం అందుకు అనుకూలంగా భూమిపై జీవవైవిద్యం ఉట్టిపడేలా భవిష్యత్ తరాలకు భద్రంగా ఈ భూమిని సహజ వనరులను పంచభూతాలను పదిలంగా వారసత్వంగా రాబోవు తరాలకు అందించాలనేదే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం.

అదే క్రమంలో సగటు మనిషి అన్ని రంగాలలో ముందుకు వెళ్లగలిగినప్పుడే మిగతా అంశాలపై దృష్టి మరలచడానికి అవకాశం ఉంటుంది కావున సహజ వనరుల సంరక్షణతో పాటు హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కోసం కూడా ఈ సంస్థ కృషి చేయడం జరుగుతుంది. సంస్థ లక్ష్యాలను చేరుకునే కోణంలో ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక, కళా సేవా కార్యక్రమాలతో పాటు జల సంరక్షణ, వన సంరక్షణ, సహజ వనరుల సంరక్షణ, వరదలు, కరోనా వంటి విపత్కర, విపత్కాల సమయంలో స్పందిస్తూ డిజాస్టర్ మేనేజ్మెంట్ సిస్టంలో ప్రభుత్వం, మరియు ప్రభుత్వేతర సంస్థలతో కలిసి సమన్వయంతో పని చేయడం జరుగుతుంది. విద్య, వైద్యం, ఉపాధి షెల్టర్ హోమ్స్ నిర్వహణ కోసం దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా సంస్థ చేపట్టిన, చేపడుతున్న కార్యక్రమాలు జల సంరక్షణ, వన సంరక్షణ, స్వచ్ఛత, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ వృత్తులకు ప్రోత్సాహం, స్కిల్ డెవలప్మెంట్, షెల్టర్ హోమ్స్, వృద్ధులు, వికలాంగులు, అనాధలకు చేయూత, వాటర్ షెడ్, సేంద్రియ వ్యవసాయం, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అభివృద్ధి, బాలల హక్కులు, బాల్యవివాహాల నియంత్రణ, ప్లాస్టిక్ నియంత్రణ,






జల, వాయు కాలుష్య నియంత్రణ, పశు పోషణ, హార్టికల్చర్, ఫాడర్ కల్టివేషన్, మానవ హక్కుల పరిరక్షణ, ట్రైనింగ్స్, మీటింగ్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్, అంతర్జాలం ద్వారా, విషయ పరిజ్ఞాన నిపుణులు, ప్రముఖులు ఔత్సాహికులతో సమిష్టి కృషి, క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ముందు జాగ్రత చర్యలు తదితర అంశాలపై విపులంగా విభాగాల వారిగా కార్యక్రమ రూపాలను తగినట్లుగా ఆయా ప్రోగ్రాంలకు నామకరణం ఆయా అంశాలపై అవగాహన సదస్సులు శిక్షణలు ర్యాలీలు మీటింగులు మారథాన్ వంటి కార్యక్రమాల ద్వారా ముందుకెళ్లడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో స్వచ్ఛంద సేవా కార్యకర్తలు విషయపరిజ్ఞాన నిపుణులు సలహాదారు అహర్నిశలు స్వచ్ఛందంగా సమాజ హితం కోరుతూ నిరంతరం కృషి చేయడం జరుగుతుంది.

అవార్డులు, రికార్డులు పురస్కారాలు. పర్యావరణ మిత్ర అవార్డు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ వారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో, సేవరత్న అవార్డు డాక్టర్ వంశీ రామ రామరాజు వేగేశ్న ఇంటర్నేషనల్ ఫౌండేషన్ గౌరవ ముఖ్య మంత్రివర్యులు శ్రీ రోశయ్య చేతుల మీదుగా రవీంద్ర భారతి లో, విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ కరోనా వారియర్ తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ గౌరవ జస్టిస్ బి చంద్రయ్య చేతుల మీదుగా భారతీయ విద్యా భవన్, వనమాలి అవార్డు (బ్యాడ్జ్, సర్టిఫికెట్) లక్షవృక్షార్చన కార్యక్రమానికి గాను గౌరవ ఐటి మరియు పురపాలక శాఖామాత్యులు కేటీఆర్ చేతుల మీదుగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో, హరిత ధీర అవార్డు ఏకే తెలుగు మీడియా



ముంబాయి, జల సంరక్షక్ అవార్డు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జలమండలి ఇంజనీర్స్ భవన్లో, వాటర్ కన్జర్వేషన్ అవార్డు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ఎం దాన కిషోర్ ఐఏఎస్ చేతుల మీదుగా జలమండలి థీమ్ పార్క్ లో, విశ్వ గురు వరల్డ్ రికార్డ్ స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు గౌరవ జెడి లక్ష్మీనారాయణ ఐపీఎస్ భారతి విద్యా భవన్లో, వయోసేవరత్న ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్, జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు జస్టిస్ మందాడి కృష్ణారెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీమతి శాంత ఆడిటోరియంలో సన్ షైన్ హాస్పిటల్స్, స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం కళానిలయం వారి నుండి దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా శ్రీత్యాగరాయ గానసభలో, పర్యావరణ వేత్త అవార్డు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారి నుండి డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ నేషనల్ గ్రీన్ కోర్స్ డైరెక్టర్ చేతుల మీదుగా బిర్లా ఆడిటోరియంలో, ఉత్తమ సేవా అవార్డు సాహితీ కళా



సేవా సమితి వారిచే ప్రభుత్వ ప్రధాన సలహాదారు కె.వి. రమణాచారి ఐఏఎస్ చేతుల మీదుగా తెలుగు యూనివర్సిటీలో, గౌరవ డాక్టరేట్ ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ద్వారా కేంద్రమంత్రి చేతుల మీదుగా రవీంద్రభారతిలో, జీవనది వారి ద్వారా నర్మదా నది పుష్కర పురస్కారం రవీంద్రభారతిలో, ఆయిస్టర్ వారి సేవరత్న అవార్డు జస్టిస్ బి చంద్రకుమార్ చేతుల మీదుగా నిజాం కళాశాలలో అందుకోవడం జరిగింది

ఇంకా ఉన్నవి.....

సేవ్ ఎర్త్ ఫౌండేషన్ తో కలిసి పనిచేసిన, పనిచేస్తున్న ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు బల్దియా, జలమండలి, ఆస్కి(అడ్మినిస్ట్రేషన్



స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా), ఇస్కి (ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా), ఎన్ జీ సి( నేషనల్ గ్రీన్ కోర్స్), సి.ఈ.ఈ (సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్), స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షన్, హెల్త్, ఎడ్యుకేషన్, సోషల్ ఫారెస్ట్రి, హెచ్ డి పి పి & టి టి డి తదితర సంస్థలతో కలిసి పనిచేయడం జరుగుతుంది.

నిర్వహించిన, నిర్వహిస్తున్న ప్రోగ్రాంలు

సాఫ్ హైదరాబాద్ శాందార్ హైదరాబాద్, జలం జీవం, జలభాగ్యం, సఫాయి మిత్రా సురక్ష, తెలంగాణకు హరితహారం, వన మహోత్సవం, వన సంరక్షణ, లక్ష వృక్షార్చన, కథ చెబుతారా ఊ కొడతాం, భగవద్గీత కంఠస్థ పోటీలు, రథసప్తమి సూర్య నమస్కారాలు, గో పూజోత్సవాలు, పుల్వామా దాడిలో మృతి చెందిన అమరవీరులకు నివాళి నిధి సేకరణ, వితరణ, మొక్కల పంపిణీ, నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, నిర్వహణ, కరోనా పేషెంట్లకు వైద్య సేవలు మందులు నిత్యవసర వస్తువులు పంపిణీ, ఫుట్ పాత్ పై సేద తీరుతున్న వారికి రగ్గులు భోజనం వితరణ, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో సామాగ్రి వితరణ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీల నిర్వహణ బహుమతులు అందజేత, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు, ఉచిత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

### చేరుకుంటున్న లక్ష్యాలు

5 లక్షలు పైగా మొక్కలు నాటడం జరిగింది. (కోటి మొక్కలు), వెయ్యికి పైగా ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ (లక్ష ఇంకుడు గుంతలు), 15 రక్తదాన శిబిరాలు(ప్రతి సంవత్సరం 4 రక్తదాన శిబిరాలు), నో పేరెంట్/ సింగిల్ పేరెంట్ విద్యార్థులకు చేయూత, విపత్కర పరిస్థితులలో చురుకైన పాత్ర మెరుగైన సేవ చేయడం, 500 పైగా అవగాహన సదస్సులు (ప్రతి సంవత్సరం 100 పైగా అవగాహన సదస్సులు), వృద్ధులు, దివ్యాంగులు, అనాధలకు చేయూత, క్రీడలు, సాంస్కృతిక, సేవా, కళారంగాలను ప్రోత్సహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఒక నిరుపేద అయినా భవిష్యత్ తరాలు బాగుండాలి అని పర్యావరణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సురేందర్ కృషిని ఆయనకు సహకరిస్తున్న వాలంటీర్లకు పలువురు ప్రముఖులు శ్రేయోభిలాషులు అభినందనలు, ప్రశంసలను తెలియజేస్తున్నారు ఇలాంటి స్వచ్ఛంద సేవకులను ప్రోత్సహిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## ఘనంగా జాతీయ భద్రతా దినోత్సవం వేడుకలు

చౌటుప్పల్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య): జాతీయ భద్రతా దినోత్సవం వేడుకలను మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దివిస్ లేబరేటరీస్ పరిశ్రమలో ప్రారంభించారు. ఈ హెచ్ ఎస్ జిఎం బాలకిషోర్ సేఫ్టీ జెండా ఆవిష్కరించగా కార్యక్రమంలో పరిశ్రమ



వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడారు. పరిశ్రమంలో పనిచేసే ఉద్యోగులంతా అంతా తప్పనిసరిగా భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ ఈ సందర్భంగా సేఫ్టీ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్లు రామకృష్ణ, జి హేమంత కుమార్, పి శ్రీనివాసరావు, జిఎం లు బాల కిషోర్, పెండ్యాల సుధాకర్, భద్రతాధికారులు సాంబశివరావు, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసిన శ్రీకాంత్ గౌడ్

చౌటుప్పల్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను మంగళవారం యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పదవులలో యువజన కాంగ్రెస్ నాయకులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆమెను కోరారు. ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను శ్రీకాంత్ గౌడ్ కలిసి



నామినేటెడ్ పదవులలో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూడాలని కోరారు.

## ఈస్ట్ మరేడ్పల్లిలో అభివృద్ధి పనులు శంకుస్థాపన


సికింద్రాబాద్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య): సికింద్రాబాద్ నియోజకవర్గం 150 డివిజన్ ఈస్ట్ మారేడ్పల్లి లోని హనుమాన్ టెంపుల్ మరియు నర్సరీ పార్క్ నందు రూ: 60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ పనులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీ



గణేష్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ...అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## మృతిని కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత

ఆత్మకూరు (యం) మార్చ్ 5 (వార్త వేదిక సూర్య): మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన పల్లపు విజేందర్ ఆకస్మికంగా మరణించారు వారి కుటుం బానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలియజేసి బీఆరెస్ రాష్ట్ర నాయకులు & కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చుంచు శ్రీనివాస్, తాజా మాజీ వార్డు సభ్యులు శివరాత్రి అశోక్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు, చుంచు నాగరాజు, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి, ఎలిమినేటి మహేష్, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, బొంత మల్లయ్య, బెజ్జరబోయిన లక్ష్మణ్, నరుకుడు బిందెల అంజయ్య, ఊదరి నర్సింగరావు, పల్లపు శ్రీనివాస్, శివరాత్రి మహేష్, కొడిమాల సత్యనారాయణ,ఎలిమినేటి పురుషోత్తం, పల్లప్ ఆనంద్, బొంత విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా చేయాలి : మందకృష్ణ మాదిగ

చౌటుప్పల్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా చేయాలని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ కు మంగళవారం వచ్చిన ఆయన ముఖ్య నాయకులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నేటి నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలన్నారు. ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి మండల, గ్రామాల నుంచి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొడ్డు గణేష్ మాదిగ, బోయ శ్రీకాంత్, బోయ అరవింద్, బోయ నవీన్, బోయ శివ, బోయ ఆకాష్, బోయ ప్రకాష్ పాల్గొన్నారు.

## కాలుష్య కారక పరిశ్రమలకు క్లోజర్ ఆర్డర్, ఉత్పత్తుల నిలిపివేత

చౌటుప్పల్, మార్చి 4,(వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ జయ లాబరేటరీ లిమిటెడ్ పరిశ్రమ, వినీత్ పరిశ్రమలు కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించి ఆ రెండు పరిశ్రమలకు క్లోజర్ ఆర్డర్ ఇస్తూ మంగళవారం పరిశ్రమ ఉత్పత్తులను నిలిపివేస్తూ విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరిగిందని పిసిబి నల్లగొండ ఏఈఎస్ పురుషోత్తం రెడ్డి తెలిపారు. డివిజన్ లోని వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా నెలకొల్పిన రసాయన పరిశ్రమలు తాగే నీటిని, పీల్చే గాలిని, తినే పంటలను, భూగర్భ జలాలను, భూములను కాలుష్యం చేస్తున్న పరిశ్రమలను మూసివేయాలని, ఆలస్య పరిశ్రమ లకు సహకరిస్తున్న పీసీబీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు అనేకమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఉన్నతాధికారులందరికీ మొర పెట్టుకోగా చివరకు పిసిబి అధికారులు తాత్కాలికంగా రెండు రసాయన పరిశ్రమలకు క్లోజర్ ఆర్డర్ ఇస్తూ పరిశ్రమ నడవకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.




మిగతా కాలుష్య కారక పరిశ్రమలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో స్పష్టం చేయలేదు.

కాలుష్య కారక పరిశ్రమలకు పిసిబి అధికారులు తమ సహకారం అందించడం వల్లనే తమ ప్రాంతంలో కాలుష్యం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోయి, తాము అనారోగ్యాల పాలు అవుతున్నామని, తాగడానికి నీరు దొరకక పంటలు పండక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే అన్ని కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు, ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కుంకుడు పాముల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

రామన్నపేట: మార్చి 04(వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఎంపీ పిఎస్ కుంకుడు పాముల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యారులు ఒక రోజు కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ఉపాధ్యాయులు, తదితర పాలనా అధికారులుగా స్వయం పాలనలో పాల్గొని తమ తమ విధులు నిర్వర్తించారు. అనంతరం ముగింపు సమావేశంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులుఅంబటి ఉమారాణి మాట్లాడుతూ రేపటి పౌరులుగా మంచి స్థితిలోకి రావాలని భావి సైంటిస్టులగా, గొప్ప నాయకులుగా ఎదగాలని రేపటి పౌరులుగా ఈ దేశం భవిష్యత్తు నిర్మాణంలో కీలకపాత్ర వహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్ వాడి టీచర్ విజయ మేడం, సిబ్బంది నర్సింహ,పిచ్చమ్మ, యాదమ్మ, విద్యారులు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా 144 సెక్షన్ అమలు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4..(వార్త వేదిక సూర్య): ఈనెల 5 నుండి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు సవ్యంగా నిర్వహించేందుకు గాను పరీక్షలు నిర్వహించే కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ ను విధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ మేరకు ఆమే ఉత్తర్వులు జారీ చేస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల సక్రమ నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్షలు జరిగే కేంద్రాల పరిధిలో పరీక్షలు జరిగే సమయంలో 200 మీటర్ల పరిధిలో 144 వ సెక్షన్ విధించాలని ఆదేశించారు. అంతేకాక పరీక్షయ కేంద్రాలకు దగ్గరలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను పరీక్షలు నిర్వహించే సమయంలో మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అమ్మనబోలు మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య): నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్ లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అప్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ ఇసుక



రవాణా అడ్డుకట్ట వేయుటకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి వాహనాల వివరాలు సేకరించి నోట్ చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అక్రమ ఇసుక తరలించిన వారికి సహకరించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య): ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా కనగల్లు మండలం జి ఎడవెల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్నా 2500 ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పేదలకు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల స్థలం



ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని తెలిపారు. ఇందిరమ్మ అభయ హస్తం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూరిందని ఉపాధి కార్డు ఉన్న భూమిలేని నిరుపేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 రోజులు పనికి పోలేదు అనే సాకుతో నిరుపేదలను వదిలేస్తున్నారని అన్నారు. నేటికీ నూతన పెన్షన్లు అర్హత ఉన్నప్పటికీ ఇవ్వడం లేదని, ప్రజలు తెలియజేశారని చెప్పారు. ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహిస్తున్నామని సమస్యల ఆధారంగా ఆందోళన పోరాటాలు ఉంటాయని తెలియజేశారు. ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్టు వేలాది మంది ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు ఎండి సుల్తాన మమత అలివేలు గంటప్ దుర్గమ్మ కొరివి శంకరమ్మ మానుపాటి బుచ్చమ్మ కలమ్మ సుజాత భోగరాజు నాగమ్మ పి సునీత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 6న పట్టణ పేదల సదస్సును జయప్రదం చేయాలి: సిపిఎం

నల్లగొండ టౌన్, మార్చి 4 (వార్తా వేదిక సూర్య): గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు వర్తింప చేయాలని మార్చి 6న దొడ్డి కొమరయ్య భవన్లో జరిగే పట్టణ పేదల సదస్సు జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ పిలుపునిచ్చారు.



మంగళవారం శేషమ్మ గూడెం ఎస్టీ కాలనీ నల్లగొండ పట్టణంలోని భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపచేయాలని 12000/- వేల రూపాయలు ఇవ్వాలని , సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ భూమిలేని వారు గ్రామాల్లోనే పేదవార పట్టణాల్లో ఉంటే పేదవారు కాదా అని ప్రశ్నించారు, పట్టణాల లో ఉన్న పేదవారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి రుద్రాక్షి రామచంద్రయ్య , నకెరకంటి జానయ్య , పేరం రాములు, రుద్రాక్షి రాములు ,తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇవ్వాలి

**- మైనార్టీ నాయకులు సిరాజ్ ఖాన్**

దేవరకొండ మార్చి నాలుగు (వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం లో మొదటి నుండి అంటే గత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాకముందు నుండి కాంగ్రెస్ పార్టీ కోసం తను యువకుడిగా ఎన్ ఎస్ యు ఐ నుండి మొదలుకొని ఇప్పటి వరకు కూడా అలుపెరగకుండా కాంగ్రెస్ పార్టీ జెండాని తన భుజాలపై వేసుకొని పార్టీ కోసం పని చేసినటువంటి వ్యక్తి పెద్దలు సిరాజ్ ఖాన్ ఎంతోమంది కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లినా కూడా తాను పట్టు వీడని విక్రమార్కుడిలా తల్లి సోనియా గాంధీ ఆశయాల కోసం పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించకుండా అహర్నిశలు పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నటువంటి వ్యక్తి ఎప్పుడో ఒకప్పుడు కష్టపడుతూ ఉంటే గుర్తింపు వస్తుందని కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని తొందరపడకుండా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అవమానాలు జరిగిన పార్టీని వీడకుండా పార్టీ జెండా మోసిన వ్యక్తి సిరాజ్ ఖాన్ ఇలాంటి వ్యక్తులు నియోజకవర్గంలో చాలామంది ఉన్నారు, అందరిలో ముందు వరుసలో ఉండే వ్యక్తి పార్టీ కష్టకాలంలో



ఉన్నప్పుడు కూడా కార్యకర్తకు ధైర్యంగా అండగా ఒక సలహాదారుడిగా స్ఫూర్తి కర్తగా ఉన్నటువంటి వ్యక్తి సిరాజ్ ఖాన్ ఆయన కష్టాన్ని సేవలను గుర్తించి ఇప్పుడున్న సమయంలో ఏదో ఒక కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అన్యాయం చేయలేదు చేయబోదు ఆర్థికంగా ఉన్న వారికే కొన్ని పార్టీలు అండగా ఉంటాయి కానీ, కాంగ్రెస్ పార్టీ అలా కాదు ఇందిరమ్మ గృహంలో నివాసం ఉంటున్నటువంటి వ్యక్తిని కూడా ఖానాపూర్లో నవ యువకుడిని ఎమ్మెల్యే చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అదేవిధంగా ఇప్పుడు తన సేవలను గుర్తించి సిరాజ్ ఖాన్ కి ఎమ్మెల్సీ ఇచ్చిన తక్కువే అవకాశం ఉంటే ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించాలి లేకపోతే కనీసం కార్పొరేషన్ చైర్మన్ పదవి నైనా ఇస్తుందనేది నాలాంటి కార్యకర్తల చిన్న ఆశ నాలాంటి యువకులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలి గత పది సంవత్సరాలు అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా భయభ్రాంతులకు గురిచేసిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసినటువంటి యువ నాయకులకు వెన్నెముకగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందనే దానికి భరోసాగా యువకులను ప్రోత్సహిస్తూనే కష్టపడి పనిచేసినటువంటి సిరాజ్ ఖాన్ లాంటి నాయకులను కూడా కార్పొరేషన్ ఎమ్మెల్సీ లలో ఏదో ఒక పదవి ఇచ్చి గౌరవించాలని. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరుతున్నాము.

## పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య): స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో మంగళవారం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న బిఏ /బీకాం/ బి జెడ్ సి అలాగే పీజీ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ అనంతరం వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే ప్రవేశ పరీక్షలు, అదేవిధంగా కేంద్ర, మరియు రాష్ట్రస్థాయిలో అలాగే ప్రైవేటు లో గల ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.మహమ్మద్ హసేన సుదీర్ఘమైన ఉపన్యాసం ద్వారా గ్రూప్ -1 మొదలుకొని, కానిస్టేబుల్ లాంటి ఉద్యోగాలకు, అలాగే



స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వారి ఉద్యోగాలకు సిలబస్ మరియు రాత పరీక్ష విధానం, అదేవిధంగా వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని నోటిఫికేషన్ల వివరాలను పరీక్ష విధివిధానాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సముద్రాల



ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. పరంగి రవి కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్. బత్తిని నాగరాజు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండ శ్రీధర్ టి ఎస్ కె ఎస్ సి కన్వీనర్ డాక్టర్. అనిల్ అబ్రహం , జంతు శాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్. గంజి భాగ్యలక్ష్మి , వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4(వార్త వేదిక సూర్య): తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్లో యాదవ్ భవన్ లో ఘనంగా జన్మదిన వేడుకలు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి ,బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు ఎం బిసి రాష్ట్ర అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ గుండు వెంకటేశ్వర్లు సామాజిక స్పృహ, కుల సంఘంతో పాటు బీసీ సంఘం గత 20 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. వారు



మునుముందు ఎంతో ముందుకు పోవాలని రాజకీయ పదవులు కూడా పొందాలని నిండు నూరేళ్లు అష్టారోగ్యాలతోతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణుయాదవ్ ,బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పునాస ప్రసన్నకుమార్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు కూరెళ్ళ విజయకుమార్ ,బక్కతొల్లఇస్సారి, దాడి గంగాధర్ ,మధుసూదన్ రెడ్డి బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ మంగళపల్లి కిషన్ చిట్టి మల్ల దశరథ వడ్డే పోయిన రామకృష్ణ వళ్ళ కీర్తి శ్రీనివాస్ మోదాల శ్రీనివాస్ యాదవ్ తిరుపతయ్య గౌడ్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ మల్లెబోయిన సతీష్ యాదవ్ భీష్మ చారిమునస వినయ్ కుమార్ పి మోహన్ అంబటి శివ కంచన పెల్లి క్రాంతి చిలుకూరి శ్రీనివాస్ రుద్ర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు







## కొండమల్లేపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ భారత రెసిడెన్షియల్ కళాశాల పరిస్థితులు ఎంతో బాగున్నాయి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4.(వార్తా వేదిక సూర్య): కొండమల్లేపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో గతంతో పోలిస్తే పరిస్థితులు ఎంతో బాగున్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కితాబునిచ్చారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కొండమల్లేపల్లి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

హాస్టల్ వంటగది, స్టోర్ రూమ్, కూరగాయలు ,బియ్యం నిల్వ ఉంచే స్థలాలను, శుభ్రం చేసే స్థలం, తరగతి గదులను, కళాశాల పరిసరాలను, పరిశుభ్రతను పరిశీలించారు.

గతంలో తాను సందర్శించినప్పుడు పాఠశాలలో పరిశుభ్రత సరిగా లేదని, ప్రస్తుతం కిచెన్ తో పాటు, పరిసరాలు అన్ని శుభ్రంగా ఉండడం, అలాగే బియ్యం నిల్వంచే చోట స్టాండ్లు ఏర్పాటు చేయడం, కొత్త స్టవ్ లు,కూరగాయలకు స్టాండ్ ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని అభినందించారు . వంటగదిని, డైనింగ్ ను , బియ్యం , కూరగాయలు నిల్వంచే ప్రదేశాలన్నింటిని ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

అనంతరం జిల్లా కలెక్టర్ 8 వ తరగతి ఏ సెక్షన్ కి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిలతో ఇంగ్లీష్ ,మాథ్స్ పై వివిధ రకాల ప్రశ్నలను అడిగి జాబులను రాబట్టారు .నాలెడ్జ్ స్పెల్లింగ్ తోపాటు, మ్యాథమెటిక్స్ లో అడిగిన అన్ని ప్రశ్నలకు విద్యార్థినిలు సరైన సమాధానాలు చెప్పడం పట్ల వారిని అభినందించి చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలని, అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని, అలాగే పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని ,ఎప్పటిలాగే వంటగదని పరిశుభ్రంగా ఉంచుకోవాలని , విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్ ఎం. షారీలు, కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో యువతకు ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలి

**యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలి**

దేవరకొండ మార్చి 4(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వార్షిక బడ్జెట్ లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని,యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం రోజున కొండ మల్లేపల్లి మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామినిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసేత్తడం లేదని ఆయన అన్నారు.రాబోవు వార్షిక బడ్జెట్లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించాలని, యువతకు ఉపాధి అవకాశాలకు 1000 కోట్ల రూ, లతో యూత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్స్,పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలండర్ ను ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం



చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు.ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ప్రతినిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు. యూత్ డిక్లేరేషన్ హామీల న్నింటిని ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ,పెద్ది శివ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'రాబిన్‌హుడ్'లో గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ చేశాను - రాజేంద్రప్రసాద్

**హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశంలో రాబిన్‌హుడ్ విశేషాలు పంచుకున్నారు.**



**రాబిన్‌హుడ్ జర్నీ ఎలా అనిపించింది ?**

సినిమా ఇండస్ట్రీకి వచ్చి 48 ఏళ్ళు అయ్యింది. రాబిన్‌హుడ్ చేశాక యాక్టర్ గా నామీద నాకు కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. రాబిన్‌హుడ్ చూసాక నేను హీరోగా చేసిన ఎంటర్ టైనింగ్ సినిమాలు, ఆనాటి రోజులు ఆడియన్స్ కి గుర్తుకు వస్తాయి. క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ పరంగా సినిమా చాలా ఎంటర్‌టైనింగ్ గా వుంటుంది. దర్శకుడు వెంకీ అద్భుతంగా రాశాడు, తీశాడు. నేను హీరోగా నటించిన పాత రోజులు మళ్ళీ గుర్తుకు వచ్చాయి. ఈ సినిమా, క్యారెక్టర్ పట్ల చాలా హ్యాపీగా వుంది.

**రాబిన్‌హుడ్‌లో మీకు, నితిన్ కి మధ్య కెమిస్ట్రీ ఎలా వుంటుంది?**

ఇందులో ఇండియాలోనే హయ్యస్ట్ సెక్యురిటీ ఏజెన్సీ నాది. నా ఏజెన్సీలో పని చేయడానికి హీరో వస్తాడు. ఇంతకంటే కథ చెప్పకూడదు(నవ్వుతూ) ఈ కాంబినేషన్ లో చాలా అద్భుతంగా వుంటుంది. ఇందులో నా టైమింగ్ నితిన్ ఫాలో అవ్వాలి, నితిన్ టైమింగ్ నేను ఫాలో అవ్వాలి. క్యారెక్టర్స్ అలా డిజైన్ చేయబడ్డాయి. మేము ఇద్దరం వెన్నెల కిశోర్ కి దొరక్కూడదు. సినిమా చూసినప్పుడు భలే గమ్మత్తుగా వుంటుంది. ఇలాంటి ఎంటర్ టైనింగ్ సినిమా చేసి చాలా కాలమైయింది. రాబిన్‌హుడ్ ఆడియన్స్ కి మంచి ఫీస్ట్. జులాయి దగ్గర నుంచి వందకోట్ల దాటిన కమర్షియల్ సినిమాలు చాలా చేశాను. నితిన్ కి రాబిన్‌హుడ్ సినిమాతో స్టేచర్ మారబోతోంది.

**డైరెక్టర్ వెంకీ కుడుముల గురించి?**

వెంకీ కుడుముల చాలా బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ మధ్య కాలంలో వన్ అఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ రాబిన్‌హుడ్ లో చేశాను. డైరెక్టర్ వెంకీ స్పెషల్‌గా ఈ క్యారెక్టర్ ని నా గురించి రాసుకున్నారు. వర్క్ చేస్తున్నప్పుడే చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇది. వెంకీ, త్రివిక్రమ్ దగ్గర అసిస్టెంట్‌గా చేశారు. ఆయన లక్షణాలు అన్నీ వచ్చాయి. డైలాగ్ లో మంచి పంచ్ వుంటుంది. తను కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. జులాయి తర్వాత సన్నాఫ్ సత్యమూర్తి, నాన్నకు ప్రేమతో, శ్రీమంతుడు, ఓ బేబీ, ఎఫ్2 చిత్రాల్లో నా పాత్రలని ఎలా అయితే గుర్తుపెట్టుకున్నారో.. రాబిన్‌హుడ్ లో చేసిన క్యారెక్టర్ కూడా నేను గ్యారెంటీగా గుర్తు పెట్టుకునే క్యారెక్టర్ అవుతుంది.నటుడిగా ఈ జీవితం దేవుడు, ప్రేక్షకులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. లేడిస్ టైలర్, ఏప్రిల్ ఒకటి విడుదల, మిస్టర్ పెళ్ళాం,పెళ్లి పుస్తకం, ఆ ఒక్కటీ అడక్కు. ఇలా ప్రతి సినిమా దేనికదే భిన్నంగా వుంటుంది. డిఫరెంట్ క్యారెక్టర్స్ కనిపిస్తాయి. ఒకే ఏడాది హీరోగా 12 సినిమాలు రిలీజ్ చేసిన రోజులున్నాయి. దాదాపు ఆ సినిమాలన్నీ మనం రిలేట్ చేసుకునే పాత్రలే. అందుకే ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యానని అనుకుంటాను.

నాటి ప్రధాని పీవీ నరసింహారావు దగ్గర నుంచి ఇప్పటికీ చాలా మంది ప్రేక్షకులు జీవితంలో ఒత్తిడి, నిరాశలో వున్నప్పుడు సరదాగా నవ్వుకోవడానికి, మనసు తేలిక అవడానికి నా సినిమాలు చూస్తుంటామని చెప్పడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఇప్పటికీ దర్శకులు నా కోసం ప్రత్యేకంగా పాత్రలు రాయడం నా అదృష్టం. రాబిన్‌హుడ్ సినిమా చూసినప్పుడు ఆ స్పెషాలిటీ మీరు ఫీలౌతారు.

**రాబిన్‌హుడ్‌లో శ్రీలీల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**


శ్రీలీల చాలా మంచి సినిమాలు చేస్తోంది. చాలా మెచ్యూర్ యాక్టర్ గా కనిపించింది. ఇందులో ఆమె బిహేవియర్ నాకు చాలా నచ్చింది. ఇందులో ఫారిన్ నుంచి వచ్చిన తనకి సెక్యురిటీ ఇచ్చే బాధ్యత మాది. చాలా సరదాగా వుంటుంది.



# ట్రైలరే ఇలా ఉంటే సినిమా ఇంకెంత అద్భుతంగా ఉంటుందో - హీరో నితిన్

కోలీవుడ్ ఇండస్ట్రీలో మ్యూజిక్ డైరెక్టర్ గా, నటుడిగా, నిర్మాతగా రాణిస్తున్న యంగ్ హీరో జీవీ ప్రకాష్ కుమార్. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన తాజాగా "కింగ్స్టన్" మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో 'బ్యాచిలర్' తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్ గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్ సినిమా అంచనాలను అమాంతం పెంచింది. తమిళ, తెలుగు భాషల్లో మార్చ్ 7న రిలీజ్ చేయబోతున్నారు. గంగ ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో "కింగ్స్టన్" ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ వేడుకకు హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల, మరో డైరెక్టర్ వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్ రవిశంకర్ గెస్ట్ లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ 'కింగ్‌స్టన్' ట్రైలర్ స్టన్నింగ్ గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్ గా ఉన్నాయి. ఇలాంటి స్పెక్టాకులర్ విజువల్స్ అందించినందుకు డైరెక్టర్ కమల్ కు అభినందనలు. ట్రైలరే ఇలా ఉంటే, ఇంకా సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది. నేను ఈ మూవీ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను. 'కింగ్‌స్టన్' మూవీ మార్చ్ 7న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఇది ఫస్ట్ సీ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. సినిమా ఖచ్చితంగా బాగుండాలని, బాగా ఆడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దివ్య మీరు తెలుగు చాలా బాగా మాట్లాడారు. మీలాంటి అమ్మాయిలు క్యూట్ క్యూట్ గా అలాంటి తప్పులు చేస్తే మాలాంటి అబ్బాయిలకి బాగా నచ్చుతుంది. మీ ఎఫర్ట్స్ కి మెచ్చుకోవాలి. నాకు బాగా క్లోజ్, ఫ్యామిలీ ఫ్రెండ్ అయిన మహేశ్వర్ రెడ్డి ఈ మూవీని తీసుకున్నారు. ఈ సినిమా మంచి హిట్ అయ్యి, ఆయనకు బాగా డబ్బులు రావాలని కోరుకుంటున్నాను.

# ఆస్కార్ 2025లో తళుక్కుమన్న 'ఎం4ఎం'



'ఎం4ఎం' మూవీ హీరోయిన్ జో శర్మకు అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల వేడుకలో పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. ఈ అద్భుతమైన వేడుకలో భాగ మవ్వడం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాత హాలీవుడ్ పాప్ సింగర్, నటి అరియానా గ్రాండేను దగ్గరగా చూడటం అద్భుతమైన అనుభూతి అని జో శర్మ తన ఆస్కార్ అనుభవాలను వ్యక్తపరిచారు.

"ఈ కలర్‌ఫుల్ ఈవెంట్‌ను సమీపంగా వీక్షించడం ఎంతో మధురమైన అనుభూతి" అని జో శర్మ చెప్పుకొచ్చారు. అదేవిధంగా, ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'ఎం4ఎం' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుందని ప్రకటించారు. మోహన్ వడ్లపట్ల దర్శకత్వం వహించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదలకు సిద్ధమైంది.



# మ్యాజికల్ ఎంటర్‌టైనర్ 'టుక్ టుక్'

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ " పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి" అన్నారు. రోషన్ మాట్లాడుతూ "టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు.

# మన చిన్న సాయం చిన్నారులకు పెద్ద సంతోషాన్ని ఇస్తుంది- వరలక్ష్మీ శరత్ కుమార్

మార్చి5 వరలక్ష్మీ శరత్ కుమార్ బర్త్ డే. ఈ సందర్భంగా కుటుంబంతో కలిసి హైదరాబాద్ లోని లెప్రా సొసైటీ ఆర్ఫానేజ్ కి వెళ్లి చిన్నారులతో సమయాన్ని గడిపి, వారికి గిఫ్ట్స్ అందించారు. అనంతరం భర్త నికోలయ్ సచ్‌దేవ్ తో కలిసి ఆర్ఫనేజ్ కి డొనేషన్ అందజేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ వరలక్ష్మీ శరత్ కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా ప్రతి బర్త్ డే కి నావంతు సాయంగా సోషల్ సర్వీస్ చేస్తాను. చెన్నై నుంచి మొత్తంగా హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను కాబట్టి ఈసారి హైదరాబాద్ లో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని అనుకున్నాను. ఈ ఆర్ఫనేజ్ లో చాలామంది ఆడబిడ్డలు వున్నారు. ఈ బ్రాంచ్ లో 62 మంది చిన్నారులు వున్నారు. వాళ్ళ కోసం మన తరపున చిన్న సాయం చేయొచ్చు. చాలా మందికి ఈ ఆర్ఫనేజ్ గురించి తెలీదు. సెలబ్రిటీ వస్తే ఆర్ఫనేజ్ కి ఒక గుర్తింపు వస్తుందని ఆశ, దీని గురించి జనాలుకి తెలుస్తుందనే మంచి ఉద్దేశంతో వచ్చిన మీడియా వారికి ధన్యవాదాలు. మీడియా సపోర్ట్ వలన ఈ ఆర్ఫనేజ్ గురించి జనాలకు తెలుస్తుంది. దయచేసి అందరూ హెల్పింగ్ హ్యాండ్స్ అందించండి. గౌతం గారికి థాంక్ యూ. ఆయన ప్రతిసారి చాలా సపోర్ట్ ఇస్తారు. మాకు సేవ్ శక్తి అనే ఎన్జీవో వుంది. దానికి సపోర్ట్ చేశారు. మీ అందరికీ కుదిరినప్పుడు వచ్చి ఈ చిన్నారులని కలవండి. హెల్ప్ చేయండి.

రేపు నా బర్త్ డే. ఈ చిన్నారులతో కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా వంతుగా ఒక డొనేషన్ ఇచ్చాం. ఇది చిన్నదే. అయితే ఈ చిన్న సాయం కూడా వారికి పెద్ద సంతోషాన్ని ఇస్తుంది. అందరూ కలిసి ఈ చిన్నారులకు హెల్ప్ చేయండి. థాంక్ యూ'అన్నారు.



# మార్చి 7న 'రా రాజా'ని అందరూ చూసి సక్సెస్ చేయాలి

మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ,



కథనాల మీదే నడిచే సినిమా ఇది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో.. దర్శకుడు బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ .. 'నిర్మాతగా సినిమాలు చేస్తున్న టైంలో నా మైండ్‌లోకి వచ్చిన పాయింట్‌ను కథగా మార్చాను. అలా అనుకోకుండానే నేను దర్శకుడిగా మారిపోయాను. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పటి వరకు చూసిన వారంతా మెచ్చుకున్నారు. ఈ చిత్రం మార్చి 7న రాబోతోంది.అందరూ చూసి ఆదరిం చాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# "నారి" కంటెంట్, పాటలు సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి

ఇటీవల రమణ గోగుల పాడిన 'గుండెలోన ఏదో గట్టి సప్పుడైనదే' పాట యూత్ ఆడియెన్స్ కు బాగా నచ్చింది. మిలియన్స్ వ్యూస్ సాధిస్తూ సూపర్ హిట్ అయ్యింది. ఈ క్రమంలోనే సింగర్ సునీత పాడిన హవాయి హవాయి హవాయి పాట కూడా ఆకట్టుకుంటోంది . యూత్ కి బాగా నచ్చే విధంగా ఈ సాంగ్ ఉండటం విశేషం. స్కూల్ గర్ల్ నిత్యశ్రీ వీడియోతో సంచలనం క్రియేట్ చేసిన నారి సినిమా ఇంకెన్ని అద్భుతాలు క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ నెల 7 %ఱ% 8 తేదీల్లో నారి సినిమా చూసే కపుల్స్ కోసం టికెట్స్ పై వన్ ప్లస్ వన్ ఆఫర్ ప్రకటించారు. 7వ తేదీన , 8వ తేదీన అన్ని షోస్ కు ఈ ఆఫర్ వర్తించనుంది.అందరూ తమ టికెట్స్ సమీపంలోని థియేటర్లలో మరియు బుక్ మై షో ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు



ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి, ఇప్పుడున్న సామాజిక పరిస్థితుల్లో 13-20 ఏళ్ల పిల్లలు ప్రమాదంలో ఉన్నారనే విషయాన్నిచెబుతూ దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**